# నవభూమి హైదరాబాద్

01 జులై,2025 మంగళవారం పేజీలు:15

www.epaper.navabhoomi.in


# పాశమైలారం పేలుడు ఘటన

- స్థలాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు
- బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- వెంటనే కార్పొరేట్ ఆసుపత్రులలో క్షతగాత్రులకు చికిత్స అందించాలి
- సేఫ్టీ విషయంలో అధికారుల నిర్లక్ష్యం







**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్‌చెరు నియోజకవర్గంలోని పాశమైలారం సీగాచి పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం ఘటనపై మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ, పాశమైలారం ఘటన చాలా విషాదకరమని,పాషామైలారం సీగాచి పేలుడు ప్రమాద జరగడం దారుణం అన్నారు.బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. పేలుడు దాటికి భూమి కంపించే లా భారీ శబ్దం వచ్చింది.140 మంది కంపెనీలో ఉన్నారని కార్మికులు చెబుతున్నారు.నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది..కొంతమంది బాధిత కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి..నిఖిల్ రమ్య ఆచూకీ తెలియడం లేదని బాధిత కుటుంబాలు చెబుతున్నాయి.

వెంటనే ప్రభత్వం అధికారులు.. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ ఇవ్వాలి అన్నారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు బాగా పనిచేస్తున్నయి అని అన్నారు. కానీ అధికారులు కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వారికి సహాయం చేయండం కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు. వెంటనే కార్పొరేట్ ఆసుపత్రులలో క్షతగాత్రులకు చికిత్స అందించాలన్నారు.గోల్డెన్ అవర్ ను అధికారులు మిస్ అయ్యారు, ఎంత మంది మరణించారు.. ఎంత మంది లోపల ఉన్నారో కనీసం అధికారులు చెప్పడం లేదన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం,ఈ సంఘటన మీద విచారణ జరిపించాలన్నారు. సేఫ్టీ విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. మృతుల కుటుంబాలకు 1 కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,గాయలైన వారికి 50 లక్షలు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అయన తెలిపారు. 9 గంటలకు ఘటన సంభవిస్తే ఇప్పటి వరకు అధికారులు వివరాలు తెలుపడం లేదని, ఎవరెవరు ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారో వివరాలు అధికారుల దగ్గర లేవని, ఇంత మంది డ్యూటీలో ఉన్నారో ఎంత మంది పంచ్ కొట్టినారో ఆ వివరాలు కూడా అధికారులు చెప్పడం లేదని,కార్మిక శాఖ ఏం చేయించేస్తుందో ఆ మంత్రి ఎక్కడున్నారో తెలియదని ఆయన మండిపడ్డారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల మొన్న హత్నూర లో ఐదుగురు చనిపోయారని ఆయన గుర్తుచేశారు. అధికారులను ఏమి అడిగినా వారు తెలియదు అని అంటున్నారని,ఇదేనా అధికారుల బాధ్యత ప్రభుత్వం ఏం చేస్తుంది..! అని ఆయన ప్రెశ్నించారు

పూర్తి స్థాయి విచారణ జరిపి మృతిచెందిన కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలి, పాషా మైలారం ప్రాంతంలో ఫైర్ స్టేషన్ లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అక్కడ పరిశ్రమలో తెలిపిన వివరాల ప్రకారం సుమారు 150 మంది కార్మికులు ఒకే షిఫ్ట్‌లో పనిచేస్తున్నారని, అందులో ఇప్పటి వరకు 8 మంది ప్రాణాలు కోల్పోయారని, 26 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలియజేశారు. ఈ ఘటన జరిగి సుమారు 5 గంటలైనప్పటికీ పూర్తి వివరాలు వెలుగులోకి రాకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతుందన్నారు. అనంతరం పటాన్‌చెరు లోని ధ్రువ ప్రైవేట్ ఆసుపత్రి లో క్షతగాత్రులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారితో పాటు సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, క్రాంతి కిరణ్,పద్మ దేవేందర్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్,జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్ బిఆర్ఎస్వి నాయకులు చిన్న, మేరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాశమైలారంలో ప్రమాదం జరిగిన

# ఘటన స్థలానికి సీఎం రేవంత్ రెడ్డి


**పఠాన్‌చెరు-నవభూమి ప్రతినిధి-** పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాదం పై ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అక్కడున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి డీజీపీ, సీఎస్తో సమీక్ష నిర్వహించారు.

మిగతా.. 5

## విద్యను రైతుల శ్రేయస్సుకు వినియోగించిన

# యువ శాస్త్రవేత్త

- జేఎన్టీయూ ఎంటెక్ విద్యార్థి రూపొందించిన సోలార్ సీడ్ సోయింగ్ యంత్రం



**కూకట్‌పల్లి, జూన్ 30, (నవభూమి ప్రతినిధి) :** రైతు కష్టాన్ని స్వయంగా తన కళ్లతో చూశాడు. మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్ చదువుతున్న రణధీర్, తన తండ్రి వ్యవసాయ పనుల్లో పడే శ్రమ చూసి వారికి ఓ శాస్త్రీయ పరిష్కారం ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వచ్చాడు. ఫలితంగా జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలోనే తయారు చేసిన "సోలార్ పవర్డ్ సీడ్ సోయింగ్ యంత్రం" ఇప్పుడు అతని అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఈ యంత్రం సూర్యశక్తిని ఉపయోగించి పని చేస్తుంది. ప్రత్యేకంగా తయారు చేసిన చక్రాలతో ముందుకు సాగ గలదు. విత్తనాలను ఎంత దూరంలో పడేయాలో కూడా మాన్యువల్‌గా సెలెక్ట్ చేసుకునే సౌలభ్యం ఉంది. బ్యాటరీలో నిల్వ చేసే సౌరశక్తితో పనిచేసే ఈ యంత్రం రైతులకు అదనపు ఖర్చులు లేకుండా, సమయం ఆదా చేస్తూ ఉపయోగపడనుంది. ఇది ప్రస్తుతం పొడి నేలపై విజయవంతంగా పనిచేస్తుండగా, భవిష్యత్తులో వరి విత్తనాల కోసం మార్పులు చేపట్టనున్నట్లు రణధీర్ వెల్లడించాడు.

**యంత్రం రూపకల్పనకు ప్రొఫెసర్ చెన్నకేశవరెడ్డి ప్రోత్సాహం...**

ఈ ఆవిష్కరణ వెనుక అత్యంత ముఖ్యమైన భాగస్వామిగా నిలిచిన వారు జేఎన్టీయూ ఆర్ అండ్ డి విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. చెన్నకేశవరెడ్డి. రణధీర్ ఆలోచనను గుర్తించి, పలు సాంకేతిక సూచనలతో, మౌలిక సహకారంతో యంత్ర రూపకల్పనకు మార్గనిర్దేశనం చేశారు. ఈ యువ ఆవిష్కర్త ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఆయన తీరును పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ప్రశంసిస్తున్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో సాగిన రణధీర్ ప్రయాణం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. విద్యను పుస్తకాల వరకే పరిమితం చేయకుండా, రైతు అవసరాలకు అన్వయించగలిగిన యువతకు ఇది మార్గదర్శకం కావాలి. అలాగే, ఇలాంటి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే అధ్యాపకులు, శాస్త్రవేత్తలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని పలువురు కోరుతున్నారు.



నవభూమి


# పాశమైలారంలో భారీ పేలుడు....19 మంది మృతి

- సిగాచీ రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్
- 100 మీటర్లు వరకు ఎగిరి పడ్డ కార్మికులు
- కుప్పకూలిన రియాక్టర్ ఉన్న భవనం
- గాయపడిన కార్మికులు హాస్పిటళ్లకు తరలింపు
- పరిస్థితిని పరిశీలించిన అర్యోగశాఖ మంత్రి, కార్మిక శాఖ మంత్రి,జిల్లా కలెక్టర్, ఐజి,జిల్లా ఎస్పీ
- రంగంలోకి దిగిన 11 ఫైర్ ఇంజన్లు





















**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు పారిశ్రామిక వాడ పాశమైలారంలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలోని రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగింది. రియాక్టర్ భారీ శబ్దంతో పేలడంతో అందులో పని చేస్తున్న కార్మికులు 100 మీటర్లు అవతలికి ఎగిరి పడ్డారు. దీనితోపాటూ పేలుడు ధాటికి రియాక్టర్ ఉన్న భవనం కుప్పకూలగా, మరో భవనానికి బీటలు వారాయి. ప్రమాదంలో గాయపడిన కార్మికులను పలు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లకు తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న 11 ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశాయి. అటు ఈ ప్రమాద విషయం తెలుసుకున్న అర్యోగ శాఖ మంత్రి దామోదర్ నరసింహ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్,జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఐజి సత్యనారాయణ,ఎస్పీ పరితోష్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అయితే ఈ ప్రమాదంలో చాలా మంది గాయపడి ఉండవచ్చని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పరిశ్రమలో భారీగా మంటలు ఎగిసి పడుతుంటంతో అటువైపుగా ఎవ్వరూ రావద్దని ఆదేశాలు జారీ చేశారు.

**19 మంది మృతి... ! మృతులు పెరిగే అవకాశం.**

సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో సోమవారం సాయంత్ర సమయానికి 19 మంది మృతి చెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. రాత్రివేళలో కూడా సహాయక చర్యలు చేపడుతూనే ఉన్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే పలు హాస్పిటళ్లో చికిత్స పొందుతున్న కార్మికుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంమీద సిగాచీ రసాయన పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడుతో ఒక్కసారిగా పారిశ్రామిక వాడ ఉలిక్కిపడింది.

# కాంగ్రెస్ పార్టీ విజయాల్లో యువత కీలక పాత్ర

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్
- మూసాపేటలో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం
- కాంగ్రెస్ పార్టీకి యువత స్ఫూర్తిగా నిలుస్తోంది





**కూకట్‌పల్లి, జూన్ 30 (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ విజయాల్లో యువత కీలక పాత్ర పోషిస్తోందని, రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు మరింత చురుగ్గా పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సూచించారు. సోమవారం మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి యూత్ ఎల్లప్పుడూ వెన్నెముకలా పనిచేస్తోందన్నారు. పార్టీ విజయానికి యువ నేతల దోహదం అపారమైనదన్నారు. రానున్న ఎన్నికల్లో యువత కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి నగర స్థాయికి సమగ్ర వ్యూహంతో ముందుకెళ్లాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి స్థానిక యువత అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్న ఆవశ్యకతను బండి రమేష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్లు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆటో కార్మికుడి మృతికి ఆర్థిక సహాయం




పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- బొల్లారం మున్సిపల్ చర్చి బస్తికి చెందిన యాదగిరి కుటుంబం పొట్టకూటి కోసం మహారాష్ట్ర నుంచి వచ్చి జీవిస్తున్నారు. యాదగిరి గత 10 సంవత్సరాలుగా ఆటో నడుపుతున్నాడు. యాదగిరి భార్య సత్యభామ ఆమె ఓ ప్రైవేటు స్కూల్లో ఆయాగా పనిచేస్తుంది. యాదగిరి నిన్న అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. భార్యాభర్తలు ఇద్దరు పని చేస్తే గాని పూట గడవని పరిస్థితి వారిది. కాలనీవాసులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి ఆటో కార్మికుడు చనిపోయాడు సార్ కాబట్టి సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి ఆ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ముగ్గురు పిల్లలు చూసి చలించి ఆ కుటుంబానికి అంత్యక్రియల కోసం, అలాగే మీ పిల్లలు చదువుకున్నప్పుడు ఏదైనా సాయం చేస్తా అని చెప్పడం జరిగింది. తనవంతుగా పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఇంకో మనిషి ఆదుకోవాలని మా నాన్న ఎప్పుడూ చెప్పేవారు అన్నారు. అలాగే ఆటో సోదరులందరికీ నాదొక విన్నపం దయచేసి మీ ఆటోలకు ఇన్సూరెన్స్ ఉండాలి, మీకు ఇన్సూరెన్స్ ఉండాలని మీ అందరిని కోరుకుంటున్నాను అన్నారు. చనిపోయిన తర్వాత భార్య పిల్లలు అనాథలుగా కాకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి మేలు జరిగేలా చూడాలని అందరిని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు

## సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటనపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు దిగ్భ్రాంతి



పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- పఠాన్ చెరు మండలం పాశమైలారం లో సిగాచి కెమికల్ కంపెనీ లో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటన పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు దిగ్గ్భాంతి వ్యక్తం చేశారు.కాలికి శస్త్ర చికిత్స జరిగి ఆసుపత్రిలో ఉన్న కారణంగా సంఘటనా స్థలానికి వెళ్లలేకపోయారు.ఆసుపత్రి నుంచి స్థానిక అధికారులతో ఫోన్ లో మాట్లాడి సహాయక చర్యలకు ఆదేశించారు.ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికోసం ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కాలి నొప్పి నుంచి కోలుకోగానే బాధిత కుటుంబాలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శిస్తానని వెల్లడించారు

## ఢిల్లీలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మతో ప్రధాని నరేంద్ర మోడీ

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30: తెలంగాణ గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఈ రోజు న్యూ ఢిల్లీలో భారతదేశ భారతీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీని పిలిచారు. సమావేశంలో వారు తెలంగాణకు సంబంధించిన వివిధ అభివృద్ధి సమస్యలపై చర్చించారు



# యాజమాన్య నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

- అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- మృతులకు కోటి రూపాయల పరిహారం, ఉద్యోగం కల్పించాలి
- ప్రతి పరిశ్రమను నిరంతరం తనిఖీ చేయాలి
- తూతు మంత్రంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు
- గాయపడ్డ వారికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి- యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సిగాచి పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని,అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించిన పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారుల తూతూ మంత్రంగా చేపట్టే తనిఖీల మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన చోటు చేసుకుందని. పేలుడులో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం రియాక్టర్ పేలుడు జరిగిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.
ఈ సందర్భంగా డిఐజి ఇక్బాల్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకాజ్ తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పరిశ్రమ నడిపిస్తున్న సిగాచి యాజమాన్యం ఎప్పుడు కూడా కార్మికుల భద్రత కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో మృతి చెందారని తెలిపారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన పరిశ్రమల తనిఖీల విభాగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ప్రమాద సంఘటన జరిగినప్పటికిని యాజమాన్యం గుణపాఠం నేర్చుకోకుండా తిరిగి భద్రతా ప్రమాణాలు పాటించకుండా పరిశ్రమలు నడిపిస్తూ కార్మికుల పాలిట యమపాశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.. ఘటనకు కారకులైన యాజమాన్యం, నిర్లక్ష్యం వహించిన పరిశ్రమ విభాగం అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు






# ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం

- ఘనంగా ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్ ఎంజెలీనా ఉద్యోగ విరమణ



పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి- గడ్డపోతారం మిన్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో 28 సంవత్సరాలపాటు విద్యారంగంలో అపార సేవలందించిన ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్ ఎంజీలీనా సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఆమె విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో చూపిన తపన, నిబద్ధతకు గుర్తుగా తోటి ఉపాధ్యాయులు, ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ఆమెను పూలమాలలతో సత్కరించి, ఆమె బోధనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు ఆమె సేవలను ప్రశంసించారు.
జిన్నారం,గుమ్మడిదల మండలంలో విద్యారంగంలో ఆమె విశిష్ట సేవలు అందించారని, ఎంతో మంది విద్యార్థులను విద్యాబుద్ధులతో తీర్చిదిద్దారని వారు అన్నారు.గ్రేస్ ఎంజీలీనా సేవలు విద్యారంగానికి ఒక మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి,మాజీ ఉపసర్పంచ్ మమతా వెంటేష్, జిన్నారం మండల విద్యాధికారి కుమారస్వామి,వావిలాల మాజీ సర్పంచ్ రవీందర్,ఉపాధ్యాయ సంఘం నాయకులు,పరిశ్రమల ప్రతినిధులు,ఆమె భర్త రేకలా విద్యా సాగర్, కుమారుడు రేకలా శశాంక్ నిఖిల్,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలలో

# అదనపు తరగతుల ప్రారంభోత్సవం

- పటాన్ చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత ప్రభుత్వ విద్య
- చదువుతోపాటు క్రమశిక్షణ అత్యంత కీలకం
- నేటి తరం యువత డ్రగ్స్‌కి బానిస కావద్దు
- ప్రభుత్వ, పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నాం
- జులై 15 నుండి పాలిటెక్నిక్ కళాశాల తరగతులు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి












**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి -** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో నాలుగు కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులను సోమవారం పతాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణ నేర్చుకోవడం అత్యంత కీలకమని.. జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ బాటలు వేస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు విద్యార్థుల సౌకర్యం కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జులై 15 నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు నియోజకవర్గంలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. భవనాలతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకం మమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయ బృందాలు విద్యార్థులను తమ సొంత బిడ్డల వలె విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్లాలని కోరారు. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ కి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని కోరారు.. మత్తు పదార్థాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే కళాశాల ఉపాధ్యాయ బృందానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గానికి మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాల కౌన్సిలింగ్ ప్రారంభమైందని.. జూలై 15వ తేదీ నుండి పటాన్ చెరు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో తాత్కాలికంగా తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. అతి త్వరలో పాలిటెక్ని కళాశాలకు సైతం భూమి కేటాయించి శాశ్వత భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో విద్యాసంస్థల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న గ్లాండ్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గ్రాండ్ ఫార్మ పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, అఫ్జల్, వెంకటేష్, కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన బాధాకరం

- ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు
- ప్రతి క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- ప్రభుత్వం తరపున ఆదుకుంటాం : నీలం మధు ముదిరాజ్











**పతాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని పాశమైలారం పారిశ్రామిక వాడలోనీ సిగాచి పరిశ్రమలో సంభవించిన ప్రమాదం బాధాకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

సోమవారం మంత్రులు దామోదర రాజ నరసింహ, వివేక్ వెంకటస్వామి, జిల్లా అధికారుల వెంట ప్రమాద స్థలాన్ని పరిశీలించడంతో పాటు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే అప్రమత్తం అయిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారని వివరించారు. గాయపడిన ప్రతియొక్కరికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలకు తరలించే విధంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదం దురదృష్టకరమని, ప్రమాద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పటాన్ చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నేడు పాశమైలారంలో ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి సీఎం రేవంత్ రెడ్డి





**(1వ పేజీ తరువాయి)** ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరఫున ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సీఎస్ రామకృష్ణారావు అధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ సీఎస్, లేబర్ డిపార్టుమెంట్ పీఎస్, హెల్త్ సెక్రెటరీ, ఫైర్సర్వీసెస్ అడిషనల్ డీజీరని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు, రేపు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశమైలారం లో ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి రాబోతున్నారు

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

### 13 మంది వ్యక్తులు అరెస్ట్



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఊట్పల్లిలో ఒక ప్రైవేట్ వెంచర్ లో 13 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ ఉండడంతో పోలీసులు సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నారు వారి దగ్గర నుంచి 65890 రూపాయలతో పాటు 12 బైకులు సెల్ ఫోన్లు సీజ్ చేశారు పూర్తి వివరాలు విచారణలో తెలుస్తుందని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నారు

# ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార పౌర సంబంధాల శాఖది కీలక పాత్ర

■ ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, జూన్ 30::** ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఐ పి ఆర్ ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక అన్నారు. సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో పౌర సంబంధాల అధికారి గా విధులు నిర్వర్తిస్తున్న ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో పి ఆర్ ఓ శ్రీనివాస్ కుమార్ ను కార్యాలయ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమాచార శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

సమాచార శాఖ కార్యాలయంలో పిఆర్వో ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ తమ విధులను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తించారని ఐపి ఆర్ ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక ప్రశంసించారు. ఉద్యోగ విరమణ మరొక కొత్త జీవితం అని అన్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు వ్యక్తి గత జీవితాన్ని చాలా కోల్పోతామని, ఉద్యోగం విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. అనంతరం శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రత్యేక కమిషనర్ పరిచయం చేసుకున్నారు.

సమాచారశాఖ పిఆర్వో ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ తన 38 ఏండ్ల ఉద్యోగ జీవితం సంతృప్తిగా సాగిందన్నారు. అనేక పురస్కారాలు లభించాయన్నారు. చిత్తశుద్ధితో పని చేయడం వలన సమాచార శాఖ కు తాను చేసిన సేవల కంటే పొందినదే ఎక్కువ అని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జీ అదనపు సంచాలకులు డిఎస్.జగన్, సంయుక్త సంచాలకులు కె.వెంకట రమణ, వెంకటేశ్వరావు, ఉప సంచాలకులు మధుసూధన్, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, హష్మీ , సమాచార శాఖ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ధరల నిర్ణయ కమిటీలు ఏర్పాటు చేయండి

■ ఇసుక విక్రయ కేంద్రాలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయాలి

■ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు ప్రతిరోజు సమీక్షించాలి

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నేపథ్యంలో సామాన్యులకు సిమెంటు, స్టీల్, ఇటుకలు, ఇసుక అందుబాటులో ఉండేందుకు మండల స్థాయిలో ధరల నిర్ణయ కమిటీలు సమావేశమై ధరలు నిర్ణయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవిన్యూ రిసోర్స్ మొబలైజేషన్ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు సబ్ కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ప్రగతిపై శాఖల వారీగా మొదట మంత్రుల బృందం సమీక్షించింది.

సామాన్యులకు ఇసుక రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉండాలన్న నిర్ణయం గత సమావేశంలో జరిగింది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 20 కేంద్రాల్లో ఇసుక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు వివరించారు. కాగా మార్కెట్ యార్డులు, ప్రభుత్వ స్థలాల్లో త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో సామాన్యులకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులకు సూచించారు. %ా=ా% దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రుల బృందం చర్చించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూముల బేసిక్ విలువను పెంచితే దరఖాస్తుదారులు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గిరిజనులే ఇసుక క్వారీలు నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రజలపై పన్ను భారం మోపకుండా ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సీఎం, సబ్ కమిటీ చైర్మన్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ సబ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సబ్ కమిటీలో చర్చించిన విషయాల్లో ప్రగతి కనబరచాలని ఈ క్రమంలో అధికారులకు ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే తనతో నేరుగా సంప్రదించి ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలోని కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకు తరలించే కార్యక్రమం పై పారిశ్రామిక వాడల వారీగా సబ్ కమిటీ అధికారులతో సమీక్ష నిర్వహించింది. మైన్స్ జియాలజీ శాఖలో అమల్లో ఉన్న వన్ టైం సెటిల్మెంట్ ప్రగతిని సబ్ కమిటీ సభ్యులు సమీక్షించారు. కమర్షియల్ ట్యాక్స్ విభాగానికి వస్తే దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం పరిస్థితి మెరుగైన స్థితిలో ఉందని సబ్ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, కమిషనర్లు శశాంక, హరిత, హరి కిరణ్, గౌతం, సురేంద్రమోహన్ హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# హైటెక్ సిటీలో ఉద్యోగానికి వెళ్లిన యువకుడు అదృశ్యం

## మిస్సింగ్ కేసు నమోదు చేసిన కెపిహెచ్బి పోలీసులు



**కూకట్‌పల్లి, జూన్ 30 (నవభూమి ప్రతినిధి)** : కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ, మూడవ ఫేజ్‌కు చెందిన యువకుడు హైటెక్ సిటీలోని ఉద్యోగానికి వెళ్లి అదృశ్యమైన ఘటన సోమవారం కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుని అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెపిహెచ్బి పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... కెపిహెచ్బి కాలనీ ఫేజ్ 3లో నివాసముండే పిండీ నరసింహారావు అనే వ్యక్తి తన తమ్ముడు పిండీ శివ (వయసు 26)తో కలిసి నివసిస్తున్నాడు. శివ గత మూడు రోజులుగా హైటెక్ సిటీలోని అజురిటీ ఫార్మా కంపెనీలో పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో శివ, రోజూవారిగా తన కార్యాలయానికి వెళ్లాడు. అయితే అదేరోజు ఉదయం 11 గంటల సమయంలో కంపెనీ నుండి శ్రీధర్ అనే వ్యక్తి నరసింహారావుకు ఫోన్ చేసి శివ ఆఫీస్‌కి రాలేదు అని చెప్పాడు. దీంతో ఆందోళనకు గురైన నరసింహారావు తక్షణమే శివ మొబైల్ నంబర్ 9618007692 కు కాల్ చేశాడు. అయితే ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో శివ మిత్రుల వద్ద ఆరా తీసినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదు. బయటకు వెళ్లేటప్పుడు శివ నలుపు రంగు ప్యాంట్, తెలుపు రంగు షర్టు ధరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హెడ్ కానిస్టేబుల్ ప్రభునందన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసును నమోదు చేసి విచారణ ప్రారంభించారు. శివ అదృశ్యంపై సీసీ కెమెరా ఫుటేజీలు, కాల్ రికార్డుల ద్వారా ఆరా తీస్తున్నారు. ఎవరైనా శివకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల పోలీసు శాఖకు చేరవేయాలని తెలియజేశారు.

# కూకట్‌పల్లిలో ఒకని దారుణహత్య

## స్నేహితుడి చేతిలోనే ప్రాణాలు కోల్పోయిన షాహెద్






**కూకట్‌పల్లి, జూన్ 30 (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి దారుణ హత్య చోటుచేసుకుంది. బర్త్‌డే వేడుకలో భాగంగా మద్యం సేవిస్తున్న సమయంలో జరిగిన చిన్న వివాదం, ఓ యువకుడి ప్రాణాలను బలితీసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే, సయ్యద్ షాహెద్ అనే యువకుడు తన స్నేహితులతో కలిసి దేవ్ ఇస్తానా హోమ్ వెనుక గల ఖాళీ స్థలంలో బర్త్‌డే పార్టీ జరుపుకుంటున్నాడు. పార్టీ సందర్భంగా మద్యం సేవిస్తున్న సమయంలో స్నేహితుడు సాజిద్ తో మాటా మాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఆ క్షణిక ఆవేశంలో సాజిద్, షాహెద్‌పై బీరు బాటిల్‌తో గొంతులో పొడిచి హత్య చేశాడు. అనంతరం పక్కనే ఉన్న బండరాళ్లను షాహెద్ తలపై మోదాడు. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. కాగా సాజిద్, వెంటనే సంఘటన స్థలాన్ని వదిలి పరారయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. నిందితుడు సాజిద్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు

# ఘనంగా ఉచిత దంత వైద్య శిబిరం

**కొణిజర్ల జూన్ 30 నవభూమి ప్రతినిధి:** రాంకీ ఫౌండేషన్, ఎస్ బి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తనికెళ్ల గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. రాంకీ ఫౌండేషన్, ఎస్ బి ఐ ఫౌండేషన్ లు సంయుక్తం గా నిర్వహిస్తున్న ఎస్ బి ఐ సంజీవని క్లినిక్ ఆన్ వీల్స్ ప్రాజెక్టులో బాగంగా తనికెళ్ల గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 130 మంది ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.

# ఎర్రబోడలో అంబేద్కర్ ప్రజా భవన్

# ఎస్సీలకు అండగా, పేదలకు నీడగా

**రాజేంద్రనగర్ నవభూమి -** రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్గూడా ఎర్రబోడ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో విశాలమైన రీతిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట ప్రజా భవన్ నిర్మించాలని రాజకీయ పార్టీలు, పౌర సంఘాలు నిర్ణయించాయి. అంబేద్కర్ భవన్ ఎస్సీలతో పాటు పేదలకు అండగా, స్థానికులకు నీడగా ఉండే విధంగా రూపొందించాలని తీర్మానించాయి. శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శివాలయం పునర్నిర్మిత కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జరిగిన సమావేశంలో స్థానికంగా దాదాపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పౌర సంఘాల ప్రతినిధులు పాల్గొని ఈ తీర్మానం చేశారు. ఎర్రబోడలో సర్వేనెంబర్ 7లో ఉన్న 33 గుంటల స్థలంలో విశాలంగా అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గతంలో ఇక్కడ దళిత సంఘాల కోసం ప్రభుత్వం కొంత భూమిని కేటాయించింది. కొన్ని కారణాలవల్ల ఈ స్థలం చాలాకాలంగా ఉపయోగంలోకి రాలేదు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు , పౌర సంఘాలన్నీ ఏకతాటిపై కలిసి రావడంతో విశాల భవనం నిర్మాణంపై ఏకగ్రీవ తీర్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్



రావు, నారగూడెం మల్లారెడ్డి, మోంద్ర కొమురయ్య, , కల్లు గోపాల్, వనం నర్సింహా, సోమారం రవీందర్, సోమారం రాజ్ కుమార్, సాబాద విజయ్ కుమార్, పౌర సంఘాల ప్రతినిధులు గుమ్మకొండ పెంటారెడ్డి, మేడం మధుసూదన్, పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కోడిగంటి బాల్ రెడ్డి, పాల్గొన్నారు

## ఫుడ్ ఫెస్ట్-2025-అగ్నిని ఉపయోగించకుండా

# వంటల పోటీతో చిన్నారుల ప్రతిభకు ఘనత












**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** తేదీ: జూన్ 30, 2025 (సోమవారం) స్థలం: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్

స్వచ్ఛ్ గ్రీన్ నమస్కారం!" అంటూ ప్రారంభమైన FOOD FEST 2025 కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా మారింది. అగ్నిని ఉపయోగించకుండా వంటల తయారీ (Cooking without Fire) పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యవంతమైన ఆహారం పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది.

విద్యార్థులు పండ్లు, కూరగాయలు, స్ప్రౌట్స్, డ్రైఫ్రూట్స్, బ్రెడ్, పాలు వంటి పదార్థాలను వినియోగించి చాట్, సలాడ్లు, శీతల పానీయాలు, డెజర్ట్స్, ఓరియో కేకులు, క్యారెట్ లడ్డు, డ్రై ఫ్రూట్ లడ్డు వంటి ఆకర్షణీయమైన వంటకాలను తక్కువ సమయంలో ఎంతో వినూత్నంగా తయారు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్, గ్రీన్ స్కూల్స్ అంబాసిడర్, విద్యారత్న డా. లయన్ కామటిరెడ్డి గోపాల్ రెడ్డి యంగ్ డైరెక్టర్ అభిషేక్ రెడ్డి హాజరై, విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ:

"ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపగలగడం ఎంత ముఖ్యమో తెలియజేస్తాయి. బాల్యంలోనే సక్రమ ఆహార అలవాట్లు అలవర్చడం వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుంది. **Sound Body is a Healthy Body** అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి అందించాలి."

ఈ FOOD FEST లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి Participation Certificates అందజేయబడినాయి, వారి శ్రమ ప్రతిభకు గుర్తింపుగా. విద్యార్థులు వంటల వివరాలను స్వయంగా వివరించి, తాము చేసిన కృషిని అందరికీ వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన Teachers Parents అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు అందించిన మద్దతు వల్లే ఈ కార్యక్రమం మరింత అర్థవంతంగా మారింది. దీనిలో స్కూల్ అడ్మిన్ ఆఫసర్ స్వర్ణలత, ఇంచార్జి షాను, మంజుల టీచర్స్ లోటస్ ల్యాప్ స్కూల్ విద్యార్థులలో పౌష్టికాహారం, ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోంది. చిన్నారుల్లో ఈ అలవాట్లను చిన్ననాటి నుండే నేర్పించడం ఎంతో అవసరం ు ఇవే భవిష్యత్తులో సమాజాన్ని మార్చే మార్గాలు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్

# నిరుద్యోగ యువతకు శుభవార్త

**ఉచితంగా డేటా ఇంజినీర్ కోర్సు శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా డేటా ఇంజినీర్ కోర్సు ప్రకటన**



ఖైరతాబాద్ జూన్ 30 (నవభూమి ప్రతినిధి)- శ్రీ సత్యసాయి సేవా సంస్థ, నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తోంది. ఈ కోర్సుకు 2022-2025 మధ్య బి ఎస్సీ , ఎం ఎస్సీ , బిటెక్ , ఎం టెక్ లేదా ఎం సి ఏ పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులు. ఆసక్తి ఉన్నవారు %ఎ.ఎ.ఎద్ఘ్యఖ.ఖఅ% లో నమోదు చేసుకోవచ్చు లేదా 9052372023 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.ఎంపికైన అభ్యర్థులకు బేసిక్ %ఁ% అడ్వాన్స్‌డ్ పైథాన్, %ఞ%, సి క్యు ఎల్ బి ఎల్ టూల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయి. కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందిస్తారు.

## ఎంపి చేపట్టిన పోరుబాటలో రావుల శేషగిరి





కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి) ఎంపీ ఈటల రాజేందర్ ఏర్పాటుచేసిన సికింద్రాబాద్ దమ్మాయిగూడ జోహార్ నగర్ లో ప్రజల సమస్యలపై బిజెపి పోరుబాట ధర్నా సందర్భముగా పాల్గొన్న ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, శేఖర్ యాదవ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుగా దరువు అంజన్న నియామకం



హైదరాబాద్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తానని అన్నారు

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్ చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్







కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి) ఘట్కేసర్ మున్సిపల్ లోని ఎదులాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేస్తున్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బి రాజేష్ హౌసింగ్ బోర్డు ఏఇ అల్లాజీ ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్తర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పలువురు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదవ్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్, కీసర గుట్ట డైరెక్టర్ లు అధ్యక్షులు సామల అమర్ , సగ్గు అనిత , నాయకులు కందుల కుమార్ మాధవ రెడ్డి బి రాజేందర్ యుగేందర్ , సహకార బ్యాంక్ డైరెక్టర్ ఉదయ్ రెడ్డి , మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి , రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి , డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు , మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్ ఉపాధ్యక్షుడు నాగరాజు , ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు గారు, మాజీ వార్డు సభ్యులు వెంకట్ రమణ అవుశాపూర్ మల్లేష్ యాదవ్ ,ఎన్ఎస్ఐనగర్ మల్లేష్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి అవుషాపూర్ గ్రామ అధ్యక్షుడు సల్మాన్ ఉపాధ్యక్షుడు రఫిక్ నాయకులు సత్తి రెడ్డి సల్మాన్ రాజు వెంకట్ రెడ్డి , మేకల సునీల్ కుమార్ , మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గృహకల్పలో వున్న ఖాళీ ప్లాట్లను పేద ప్రజలకు కేటాయించాలి

- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్
- రాజీవ్ గృహ కల్పలో ఇళ్లను కబ్జా చేసిన కబ్జా దారులను వెంటనే ఖాళీ చేయించాలి



కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని రాజీవ్ గృహకల్పలో జరుగుతున్న అవకతవకలు సమస్యల పై మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి అని, రాజీవ్ గృహకల్పలో ఖాళీగా వున్న ప్లాట్లులలో అనేక అరాచకం కార్యకలాపాలు జరుగుతున్నాయి అని స్థానికంగా వున్న ప్రజలు అంటున్నారు . అక్కడ సమస్యలపై పోరాటం చేసే యువత గంజాయికి, మద్యానికి బానిసలుగా మారి సమస్యల పై పోరాటం చేయడం వదిలేశారు . రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 31 ప్లాటు నెంబర్ 25 ఖాళీగా వుంది అని స్థానిక ప్రజలు చెప్పారు అని అన్నారు. దాదాపు 50 ప్లాటు ఎవ్వరి కేటాయించలేదు. వాటి కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారు అని అన్నారు. అటి ప్లాట్లు పరిశీలించి కబ్జాదారుల నుండి ఖాళీ చేయించిపేదప్రజలకుకేటాయించాలని లేనిపక్షంలో సీపీఐ పార్టీగా పేద ప్రజలకు పంచుతాము అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి.కుమారు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే చార్జీలు స్వల్పంగా పెరుగుదల, నేటి నుంచి అమలు

మిర్యాలగూడ జూన్ 30:(నవభూమి ప్రతినిధి) : ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో రైల్వేది కీలక పాత్ర. మెరుగైన సేవలందించే దిశగా అడుగులు వేస్తున్న ఇండియన్ రైల్వే ప్రయాణికులపై కాస్త భారం మోపనుంది. ఐదేళ్లుగా స్థిరంగా ఉన్న రైలు టికెట్ ధరలను సవరించి, స్వల్పంగా పెంచింది. పెరిగిన టికెట్ ధరలు మంగళవారం నుంచి అమలు లోకి రానున్నాయి. అయితే. 2013, 2020లో టికెట్ ధరల సవరణతో పోలిస్తే ప్రస్తుత పెంపు నామమాత్రమేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ, సెకండ్ క్లాస్ రైలు ప్రయాణంలో 500కిలోమీటర్ల లోపు ప్రయాణానికి టికెట్ ధరలను మార్పులు చేయలేదు. అంతకంటే ఎక్కు వ దూరం ప్రయాణిస్తే కిలోమీటరుకు అరపైస చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ ప్రకటించిం ది. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికె ట్ ధరలు కిలోమీటర్‌కు అర పైసా, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్, ఫస్ట్‌క్లాస్ మెయిల్, ఎక్స్‌ప్రెస్ టికెట్ ధరను కిలోమీటర్‌కు ఒక పైసా, ఏసీ చైర్ కార్, ఏసీ త్రీ టైర్, ఏసీ టూ టైర్, ఏసీ ఫస్ట్‌క్లాస్ టికెట్ ధరలను కిలోమీటర్‌కు రెండు పైసలు ఇండియన్ రైల్వే పెంచింది. సబర్బన్ రైళ్లు, సీజనల్ టికెట్లపై 500 కిలోమీటర్లలోపు ప్రయాణ టికెట్లపై ఎటువంటి పెంపు లేదు. అయితే పెరిగిన ధరలు ప్రయాణికులపై పెద్దగా ప్రభావం చూపవని వినియోగదారుల సంఘాల నేతలు పేర్కొంటున్నారు. దశలవారీ పెంపు కోసమేనా?..

ప్రయాణికులపై ప్రభావం పడకుండా దశలవారీగా టికెట్ ధరల పెంపునకు కేంద్రప్రభు త్వం చర్యలు చేపట్టినట్లు సమాచారం.

# మంత్రి వాకిటి శ్రీ హరిముదిరాజ్‌ను సన్మానించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు



**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నియమితులైన మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజు ని ఈరోజు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ చింతల్ ముదిరాజ్ మహాసభ సభ్యులు పెంటయ్య ముదిరాజ్ గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ నరసింహ ముదిరాజ్ వెంకటేష్ ముదిరాజ్ చెన్నయ్య ముదిరాజ్ నరసింహ ముదిరాజ్ సూర్యనారాయణ బంధుమిత్రులతో కలవడం జరిగినది

# సీఎం సహాయ నిధి పేదలకు వరం: మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవ భూమి ప్రతినిధి)** నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంజూరు చేయించిన 43,500/- వేల రూపాయల విలువగల "సీఎం సహాయనిధిఎన్. అనిల్ కుమార్ లబ్ధిదారులకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.

# హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనను కలిసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూన్ 30:** హైదరాబాద్ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ విక్టిమ్స్ అర్హులకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య . హైదరాబాద్ జిల్లా కలెక్టర్ .హరిచందన దాసరి ఐఏఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలిసారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ విక్టింస్ అర్హులు ఎవరైతే ఉన్నారో వారిని ఒక జాబితా తయారు చేసి త్వరగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అర్హులందరినీ ఎంపిక చేసి రిపోర్టును అందజేస్తామని చైర్మన్ వెంకటయ్య కు తెలిపారూ. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,జాతీయ దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి శంకర్,బిట్ల వెంకటేష్ ఉన్నారు.



# నాలానిర్మాణంతో పాటు నూతన అప్రోచ్ రోడ్డు నిర్మించి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలి

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ -జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే గారిని కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని, ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యనుమరింతపరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విషాద ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మీయులు కుటుంబాల కోసం సంతాపం ప్రార్థనలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** ముఖ్యమంత్రి ఎ. రేవాంత్ రెడ్డి సంగారెడ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో నేటి విషాద ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ప్రియమైనవారు కుటుంబాల కోసం లోతైన సంతాపం ప్రార్థనలు వ్యక్తం చేశారు రక్షణ ఉపశమన కార్యకలాపాల కోసం అన్ని ప్రయత్నాలను మోహరించాలని ఆరోగ్య మంత్రి, ప్రధాన కార్యదర్శి డిజిపిలను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆరోగ్య మంత్రి డామోదర్ రాజనార్సింహ , సిఎస్ డిజిపిలతో పాటు, ఈ ప్రమాదం యొక్క మొదటి నివేదిక నిరంతరం వెలుగులోకి వచ్చి పరిస్థితిని పర్యవేక్షించేప్పటి నుండి సిఎం కొనసాగుతున్న ప్రయత్నాలను సమీక్షిస్తోంది. ఈ ప్రమాద బాధితులందరి కుటుంబాలకు ముఖ్యమంత్రి మొత్తం మద్దతు ఇస్తున్నారు. ఈ ప్రమాదం దాని అంతర్లీన కారణాలను సమీక్షించడానికి పరిశీలించడానికి అతను అధిక శక్తితో పనిచేసే కమిటీని కూడా నియమించాడు. 5 మంది సభ్యుల కమిటీలో ప్రధాన కార్యదర్శి, ఎస్పీ సిఎస్ - విపత్తు నిర్వహణ, ప్రిన్సిపల్ సెక్రటరీ (లేబర్), ప్రిన్సిపల్ సెక్రటరీ (హెల్త్) యాడ్ల్ డిజిపి (ఫైర్ సర్వీసెస్) ఉన్నాయి. ఈ ప్రమాదానికి పాల్పడటంతో పాటు, ప్యానెల్ ఇటువంటి ప్రమాదాలు తిరిగి రాకుండా నిరోధించే మార్గాలపై ఒక నివేదికను కూడా సమర్పిస్తుంది. గాయపడిన వారందరికీ చికిత్స తీసుకోవాలని ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శికి ఆదేశించారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకున్నాడు వారి కుటుంబాలకు అన్ని మద్దతు ఇస్తానని హామీ ఇచ్చాడు. హెచ్‌సిఎం ఆసుపత్రిని సందర్శించి రేపు బాధితుల కుటుంబాలను కలుస్తుంది

# ఏడుగుడుల పోచమ్మ దేవాలయం, పటేల్ చమన్, నాంపల్లిలో రానున్న ఆశాడం బోనాలు

■ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్య సమావేశం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** ఈ సమావేశాన్ని నాంపల్లి శ్రీ ఏడుగుడుల పోచమ్మ ఆలయ చెర్మన్ . సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో హాజరైన దేవాలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మారియు బస్తీ అధ్యక్షులు, బస్తీ కమిటి కార్యదర్శులు ముఖ్య నాయకులు తదితరులు ాల్గొన్నారు

# అల్వాల్ మండల పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు:

## అణగారిన వర్గాల సమస్యలు మా దృష్టికి తేవాలి

## డిప్యూటీ తహాశిల్దార్ పృథ్వీ,శరణ్ గిరి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 30:** కొత్తబస్తీ వెంకటాపురం అల్వాల్ లోని అంబేద్కర్ కమిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్వాల్ మండల డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వారిచే చెందవలసిన పథకాలను వివరించడం జరిగింది, దళిత గిరిజనులకు ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి, అల్వాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమ్యశ్రీ , ఎస్సీ ఎస్టీ %ఐఊశ్రీ ౌ%ు మెంబర్ శరణ్ గిరి దుంపల అలాగే కొత్తబస్తీ వెంకటపురం గ్రామ ప్రజలు అంబేద్కర్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# బౌరంపేట్‌లో కొత్త ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** ఆధార్ సెంటర్ ఎక్కడ ఉన్నదో తెలియక ఇబ్బంది పడుతున్నారని బౌరంపేట్ పంచాయతీ కార్యాలయం లో. అందరికి అందుబాటు లో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది కొత్తగాచేసుకునే వారికి పిల్లలకు,అడ్రస్ మార్పు,ఫోటో మార్పిడి,ఫింగర్ ప్రింట్ అప్డేట్ కోసం ఇప్పుడే నమోదు చేసుకోగలరని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు గోనె మల్లారెడ్డి, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకుల కుట్ర

**గార్ల, నవభూమి, జూన్ 30:** వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుటల యత్నాలు చేస్తున్నాయని, ఇందుకు విరుద్ధంగా రైతులు, రైతు కూలీలు ఉద్యమించాలని అఖిల రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు. గార్ల న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో రైతు కూలీ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మనోహర్ అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుచుతామని బీరాలు పలికిన పాలకులు విస్మరించడంతో నేడు గిరిజన ప్రాంతాలు అధ్వానంగా మారాయన్నారు.

# భాగ్యనగర్ కాలనీ కొత్త అసోసియేషన్‌కు ఎమ్మెల్యే గాంధీ అభినందన

■ కాలనీ మౌలిక సదుపాయాల కల్పన కోసం సహకారం

**కూకట్‌పల్లి, జూన్ 30 ( నవభూమి ప్రతినిధి) :** భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు సోమవారం పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన గాంధీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం సహకారం అందిస్తానన్నారు. కాలనీలో ఎటువంటి సమస్య వచ్చినా దానిని వెంటనే పరిష్కరించే బాధ్యత నా మీద ఉంటుందన్నారు. అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులతో సమిష్టిగా పని చేస్తూ, భాగ్యనగర్‌ను ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. అదే సమయంలో అసంపూర్తిగా మిగిలిన పెండింగ్ పనులను త్వరలోనే పూర్తిచేసేందుకు కృషి చేస్తానని, అవసరమైన బడ్జెట్ మంజూరుకు



తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాపరల శ్రీనివాస్ దాసు, సైదేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్లు చంద్రమౌళి, అంజనా, శ్రీనివాస గౌడ్, సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ రామలింగేశ్వర రావు, జాయింట్ సెక్రటరీలు అనిల్ కుమార్, ఈశ్వర్, నిఖిల్, వెంకారెడ్డి, వినయ్ రాజా, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ %దీ.ఎ%. రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ జనార్దన్, కల్చరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహానా సిస్టమ్ లిమిటెడ్‌కు రాయల్ థాయ్

# ప్రభుత్వ నుండి అధికారిక ఆహ్వానం

**హైదరాబాద్, 30 జూన్ (నవభూమి):** అత్యాధునిక ఐటీ సర్వీసుల ప్రొవైడర్ అయిన సహానా సిస్టమ్ లిమిటెడ్ (ఎన్ఎస్ఈ: సహానా) థాయిలాండ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదనపై రాయల్ థాయ్ ప్రభుత్వం అధికారికంగా స్పందించింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి అందిన లేఖ ద్వారా సంస్థ ప్రతిపాదనను గౌరవప్రదంగా స్వీకరించడంతో పాటు, ఇది ప్రభుత్వ డిజిటల్ మౌలిక వృద్ధి ఆర్థిక చేరిక లక్ష్యాలకు అనుగుణమని పేర్కొంది.ప్రతిపాదిత సమావేశాన్ని స్వీకరించిన మంత్రిత్వ శాఖ, సంబంధిత అధికారులతో సూటిగా చర్చలు జరిపేందుకు సాహాయంగా ఉండే ఏర్పాట్లను త్వరలో చేపట్టనుంది.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ప్రతీక్ కకాడియా మాట్లాడుతూ, “ఇది మేం కట్టుబడి ఉన్న డిజిటల్ పురోగతి, ఆర్థిక చేరిక లక్ష్యాలకు అద్భుతమైన గుర్తింపుగా భావిస్తున్నాం. ఈ చర్చలు సాహానా

SAHANA
system limited

కి కీలకమైన మార్కెట్‌లో వ్యూహాత్మక అవకాశాలను తెరుస్తాయని ఆశిస్తున్నాం” అని తెలిపారు.ఈ అభివృద్ధి, థాయ్ ప్రభుత్వంతో సహానా నడిపిస్తున్న వ్యూహాత్మక సంప్రదింపుల్లో కీలక ముందడుగుగా నిలుస్తోంది. కంపెనీ, త్వరితగతిన తదుపరి చర్చల కోసం సంబంధిత సంస్థలతో చర్యలు కొనసాగిస్తోంది

# అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

■ 19 ఏళ్ల ఇంటర్ విద్యార్థి మృతి, ఇద్దరికి గాయాలు

**కూకట్‌పల్లి, జూన్ 30 (నవభూమి ప్రతినిధి):** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో 19 ఏళ్ల ఇంటర్ విద్యార్థి మహ్మద్ ముస్తాక్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని ఇద్దరు స్నేహితులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పి బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం%ఔ% ముస్తాక్ ఆస్బెస్టాస్ కాలనీకి చెందినవాడు. గాంధీనగర్‌లోని కేంబ్రిడ్జ్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం తెల్లవారుజామున ముస్తాక్ తన ముగ్గురు స్నేహితులు హుస్సేన్, ముస్తఫా, ప్రదీప్‌లతో కలిసి కారులో బయలుదేరాడు. బాలానగర్‌లో కారు ఇంధనం నింపుకుని తిరిగి ఆస్బెస్టాస్ కాలనీకి వెళ్తుండగా, అతను నడుపుతున్న కారు వేగంగా వెళుతూ నియంత్రణ తప్పి ఉష కంపెనీ సమీపంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో



ముస్తాక్ అక్కడికక్కడే మృతిచెందగా, వెనుక భాగంలో ఉన్న హుస్సేన్, ముస్తఫా తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ప్రదీప్ మాత్రం సురక్షితంగా బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికులు సమాచారం అందించడంతో 108 అంబులెన్స్ సిబ్బంది, బాలానగర్ పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడినవారిని, మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ప్రాథమికంగా ప్రమాదానికి వేగమే కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే, ప్రమాదం సమయంలో యువకులు మద్యం సేవించారా..? తెల్లవారుజాము సమయంలో వీరు ఎక్కడి నుంచి వస్తున్నారు..? తల్లిదండ్రులు వారికి కారును ఎలా అప్పగించారు..? అన్న అంశాలపై స్పష్టత అవసరమని భావిస్తున్నారు. ఈ దిశగా పోలీసు అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు

# కార్మికుల మన్ననలను పొందిన ఉత్తమ అధికారి వైవి శేషిరెడ్డి

**ఉప్పల్ -నవభూమి :** కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి వై వీ శేషిరెడ్డి అని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) గా విధులు నిర్వర్తిస్తున్న వై.వి శేషిరెడ్డి పదవి విరమణ సందర్భంగా ఆయనను శాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ డిపో కార్మికుల సంక్షేమమే కర్తవ్యంగా వారి సమస్యలను పరిష్కరిస్తూ సంస్థ పురోగతికి నిరంతరం కృషిచేసిన ఉత్తమ ఉద్యోగి వై వీ శేషిరెడ్డి అన్నారు. సంస్థ అభివృద్ధి కొరకు ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిరంతరం సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి,



అసిస్టెంట్ మేనేజర్(మెకానిక్) సాయి సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ (ట్రాఫిక్ ) వెంకటేశ్వర్లు డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్) లక్ష్మి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ముగ్గురు అల్వాల్ మున్సిపల్ సిబ్బంది



అల్వాల్, నవభూమి ప్రతినిధి,జూన్ 30: అల్వాల్ మున్సిపల్ సిబ్బంది ముగ్గురు పదవీ విరమణ చేసారు. జవాన్ చిత్తారి, ఎలక్ట్రీషియన్ రామ్ రెడ్డి , పారిశుద్ధ కార్మికురాలు యాదమ్మ దాదాపు 40 సంవత్సరాలుగా ఎనలేని సేవలు చేసిన ఎట్టకేలకు పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి హాజరై శాలువలతో సత్కరించారు పాల్గొన్న వాళ్లు సూపర్డెంట్ స్వామి నారాయణ ఏ ఎం హెచ్ ఓ రజిని ఎస్ ఎస్ ప్రభాకర్ ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్ ఏఈ అరుణ్ కార్మికుల నాయకులు రవిచంద్రన్ శంకర్ వెంకటేష్ మహేందర్ కార్మికులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల పూర్ణ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు



అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూన్ 30: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత దీక్షలు అల్వాల్ జెఏసి ప్రాంగణంలో ఉద్యమకారులు శాంతియుత దీక్షలు చేపట్టారు . సోమవారం అల్వాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారికి గుర్తింపు కార్డులు ఇండ్ల స్థలాలు పించన్లు వంటి వి వ్వాలని వారి కోరారు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో పట్లోళ్ళ సురేందర్ రెడ్డి పుట్నాలకృష్ణ డోలి సుధీర్ రవి సతీష్ శోభన్ బాబు ఉద్యమకారులు పాల్గొన్నారు

# ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పిండాలు రాజీవ్‌ను సన్మానించిన నాయకులు



కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి) ఘట్కేసర్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ పంజాల రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సన్మానం చేయడమైనది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పలుకుల మాధవరెడ్డి మున్సిపాలిటీ బి ఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి , బండారు ఆంజనేయులు , బేతాళ నర్సింగ్ రావు , జహంగీర్ కే రమాదేవి కో ఆప్షన్ సభ్యులు షౌకత్ గారు, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇస్కాన్ అత్తాపూర్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

- శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి దివ్య రథాల ఊరేగింపు
- తరలివచ్చిన 10 వేల మంది భక్తులు
- హరినామ సంకీర్తన, భక్తి నృత్య ప్రదర్శనలు
- భక్తులకు మహా ప్రసాదం పంపిణీ



హైదరాబాద్, జూన్ 30, (నవభూమి): ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్ (ఇస్కాన్) అత్తాపూర్ ఆధ్వర్యంలో, 4వ వార్షిక శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం 2025 జూన్ 29న హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో ఆలయ గర్భగుడిలోని శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి బయటకు వచ్చి, దివ్య రథాలపై ఊరేగింపుతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ రథయాత్ర అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయం నుండి మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమై, సాయంత్రం 6 గంటలకు అత్తాపూర్‌లోని పిల్లర్ నెంబర్ 173, సామ భూపాల రెడ్డి గార్డెన్స్ వద్ద ముగిసింది. తర్వాత, సామ భూపాల రెడ్డి గార్డెన్స్, అత్తాపూర్ నందు శ్రీ హరినామ కీర్తనలు, శ్రావ్యమైన భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. పౌరాణిక వైదిక పాత్రల తోలుబొమ్మలతో రామాయణ ఘట్టాలను ప్రదర్శించారు. భక్తులందరికీ చప్పన్ (56) భోగ నైవేద్య దర్శనం కల్పించారు.

అలాగే, ఈ రథయాత్ర సందర్భంగా వేలాది భక్తులు పాల్గొని, అందమైన పూలతో అలంకరించిన స్వామివారి రథాన్ని భక్తి శ్రద్ధలతో లాగారు. శ్రీకృష్ణుని పవిత్ర నామాలను పారవశ్యంతో పాడుతూ, నృత్యం చేస్తూ భక్తులు ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేల కొలది భక్త జనం శ్రీ జగన్నాథుని దివ్య దర్శనం, ఆశీస్సులను పొందారు.

# మహిళల ఆరోగ్యానికి కొత్త దారులు: డాక్టర్ అనూష బింగి

ఉప్పల్ -నవభూమి: డాక్టర్ అనుష బింగి (ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్) చేసిన అద్భుతమైన చర్యతో... పెద్ద సమస్యకు పరిష్కారం 42 ఏళ్ల మీనా ఓ స్కూల్ టీచర్, ఇద్దరు పిల్లల తల్లి,ఆమె జీవితాన్ని చెడగొట్టినవి, గర్భాశయంలో ఉండే ఫైబ్రాయిడ్లు. తీవ్రమైన రక్తస్రావం, నొప్పి, అలసట ఆపరేషన్ తప్పదని అందరూ చెప్పిన వేళ, ఆమె అడుగు వేసింది డాక్టర్ అనుష బింగి, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నిపుణురాలి దగ్గరకు వచ్చారు."గర్భాశయాన్ని పోగొట్టుకోవడం భయంగా అనిపించిందని మీనా ఆవేదన గుర్తెంది. కానీ డాక్టర్ అనుష ఆశను ఇచ్చారని పేషంట్ మీనా తెలిపారు. డాక్టర్ అనుష చేసింది పెద్ద శస్త్రచికిత్స కాదు. కేవలం సున్నితమైన యూటీరిన్ ఫైబ్రాయిడ్ ఎంబోలిజేషన్ ( యు ఎఫ్ ఈ ) అనే ప్రక్రియ. కాలు వద్ద చిన్నదిగా చేసిన ఓ సూది ద్వారా రక్త నాళాలను అడ్డగించి ఫైబ్రాయిడ్లకు రక్తసరఫరా నిలిపేశారు. లి శస్త్రచికిత్స లేదు, ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన పనిలేదు తక్కువ నొప్పితో ఉటరస్ ఒక వారం లోపల మీనా మళ్లీ బోర్డు ముందు నిలబడింది తాను అమ్మగా, టీచర్ గా తిరిగి జీవితం ప్రారంభించింది.

౦- యు ఎఫ్ ఈ అంటే ఏంటి? యు ఎఫ్ ఈ అనేది ఒక మినిమల్ ఇంటర్వెన్షన్ చికిత్స. గర్భాశయంలో ఉండే ఫైబ్రాయిడ్లను శస్త్రచికిత్స లేకుండా మాయ చేస్తుంది.



గర్భాశయాన్ని కాపాడుతుంది. తగ్గిన నొప్పి, త్వరితగతి రికవరీ హాస్పిటల్ లో ఎక్కువ రోజులు ఉండాల్సిన పనిలేదు.ప్రతి మహిళకు ఎంపిక చేసే హక్కు ఉంది. అవసరం లేని శస్త్రచికిత్సను నివారించొచ్చుని డా. అనుష బింగి తెలిపారు.

డాక్టర్ అనుష బింగి గురించి

2025 ఉత్తమ వైద్యురాలిగా సత్కారం పొందిన నిపుణురాలు, ఎం జి ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్స్ లో నిపుణులు,మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి మీకు ఫైబ్రాయిడ్స్, ఎక్కువ రక్తస్రావం, నొప్పులు ఉంటే – ఆపరేషన్ తప్పనిసరి కాదు. యు ఎఫ్ ఈ గురించి తెలుసుకోండిది డా. అనుష బింగి ను సంప్రదించండి. హైదరాబాద్ అపాయింట్మెంట్లు కొరకు 9160506566/8500123441) % వెబ్ సైట్ : dranushasaibingi.in సంప్రదించవచ్చని డాక్టర్ అనూష బింగి కోరారు.

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

- ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:- నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపధ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# సిపిఐ పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరి రామకృష్ణ

సత్తుపల్లి, నవభూమి, జూన్ 30 : కమ్యూనిస్టు పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన సమావేశంలో 9 మంది కార్యవర్గ సభ్యులుగా, 17 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరు రామకృష్ణ సహాయ సహాయ కార్యదర్శులుగా గద్దం నరసింహారావు, పాలకుర్తి వీరయ్య, కార్యవర్గ సభ్యులుగా కోలేటి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాడు సత్యనారాయణ, బి అజయ్, ఎస్ కే రహమతుల్లా, బి సుధాకర్, రాజశేఖర్ లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.మహాసభలో పలు తీర్మానాలు ఆమోదించడం జరిగింది. సత్తుపల్లి పట్నంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇవ్వాలని, సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ తో నష్టపోయిన వాళ్లకు పది లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు

# అనాధ ఆశ్రమానికి ఆర్థిక సహాయం



**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నాడు సుభాష్ నగర్ లో ఉండే కృపా చిల్డ్రన్ హోమ్ అనాధాశ్రమానికి దాత అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జీవన్ బాబు చేతుల మీదుగా రు. 5000/- ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులుమూడే రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమ్ నిర్వాహకులు పద్మ పాల్గొన్నారు

# పాశమైలారంలోని ఒక రసాయన కర్మాగారంలో అగ్నిప్రమాదం పట్ల ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని ఒక రసాయన కర్మాగారంలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుండవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలపై విచారణ జరిపించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని,నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఎంపీ వద్దిరాజు సూచించారు.మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతాపం,సానుభూతి తెలిపారు

# ఎంపీ వద్దిరాజును కలిసిన గొల్లచర్ల ముదిరాజ్ ప్రముఖులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్లకు చెందిన ముదిరాజ్ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీ రవిచంద్రను సోమవారం సాయంత్రం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం నాయకులు సంతోష్,మల్లయ్య, బలరాం, శ్రీనివాస్, ప్రసాద్, సురేష్,ఉప్పయ్యలు కలిసి తమ స్వగ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి సాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.





# అద్భుతమైన సమ్మేళనం: హోమ్‌స్టెక్ మెగా ఈవెంట్-2025లో అబ్బురపరిచిన పట్నం ప్రియాంక గౌడ్ కుర్చీ

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ఇటీవల హోమ్‌స్టెక్ ఆధ్వర్యంలో హిటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరిగిన మెగా ఈవెంట్‌లో, ఇంటీరియర్ డిజైన్ విద్యార్థిని పట్నం ప్రియాంక గౌడ్ రూపొందించిన ఒక అద్భుతమైన కుర్చీ సందర్శకులందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన సృష్టిని చూసి మెచ్చుకున్నవారిలో సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా ఉన్నారు. ప్రియాంక గౌడ్ డిజైన్, కఠినమైన వెస్ట్రన్ శైలిని సున్నితమైన భారతీయ హస్తకళను అప్రయత్నంగా సమ్మిళితం చేసింది. ప్రీమియం ఇండియన్ టేకు కలపతో చేతితో చెక్కబడిన ఈ కుర్చీలోని ప్రతి వివరాలు ఒక ఆసక్తికరమైన కథను చెబుతాయి. దీని ముందు కాళ్ళు, ఎత్తైన బూట్ల ఆకారంలో, అడవి సరిహద్దు ప్రాంతాల స్వచ్ఛమైన స్ఫూర్తిని గుర్తుకు తెస్తాయి. దీనికి పూర్తి భిన్నంగా, వెనుక కాళ్ళు మనిషి చేతుల్లా చెక్కబడ్డాయి, ఇది బలం, సంరక్షణ సంప్రదాయం పట్ల లోతైన గౌరవాన్ని సూచిస్తుంది. టేకు కలప యొక్క సహజమైన ఆకృతిని హైలైట్ చేసే సహజ పాలిష్‌తో పూర్తి చేయబడిన ఈ కుర్చీ కేవలం ఒక ఫర్నిచర్ వస్తువు మాత్రమే కాదుబీ ఇది నిజంగా సంభాషణను ప్రారంభించే సేకరించదగిన కళాఖండం, ఇది రెండు



విభిన్న సంస్కృతుల అద్భుతమైన సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

- ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30 :-** నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రిఅధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# శ్రీ వారహి అమ్మవారి ఆషాడ మాస నవరాత్రులలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం, షిరిడిహిల్స్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వారహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల సందర్భంగా పంచబలి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీ వారహి అమ్మవారికి హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సాధనంద గౌడ్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, వెంకట్ రెడ్డి, షిరిడిహిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, రంగారావు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సమస్య పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు

### 12 రోజుకో సారీ మంచినీటి సరఫరా





**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** సూరారం డివిజన్ పరిధిలోని స్కందానగర్ లో తాగునీటి ఎద్దడి సమస్యపై కాలనీవాసులు పెద్ద ఎత్తున డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ను కలిసి బస్తీలో తాగునీరు 12 రోజులకు ఒకసారి వదలుతున్నారని బస్తీ సమస్యలు వివరించడం జరిగింది. భాస్కర్ తక్షణమే స్పందిస్తూ సూరారం జోన్ మేనేజర్ ఈశ్వరయ్య తో ఫోన్ ద్వారా సమస్యను తెలియజేసి అదే విధంగాస్థానిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకొని వెళ్లి బస్తీ వాసులను వెంటబెట్టుకుని చింతల్‌లోని ఎమ్మెల్యేరి కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే గారికి సమస్యపై వివరించగా ఎమ్మెల్యే డి వాటర్ వర్క్స్ పార్ట్మెంట్ అధికారులు మాధవి రాజేష్ గార్లతో మాట్లాడి తక్షణమే కింద స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు

## ఎంపీ వద్దిరాజు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యంలను సత్కరించిన ముదిరాజ్ సంఘం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హన్మకొండ జిల్లా కడిపికొండ ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సత్కరించారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యాన కడిపికొండకు చెందిన ముదిరాజ్ ప్రముఖులు సుధాకర్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, కుమారస్వామి, సురేందర్, శ్రీనివాస్, నవీన్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సాయమందించాలని కోరుతూ వినతిపత్రమిచ్చారు.ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించారు,ఆ తర్వాత వినయ్ భాస్కర్ ను ఎంపీ రవిచంద్ర శాలువా కప్పి సన్మానించారు.

## రేషన్ కార్డుల ప్రక్రియ సత్వరమే పూర్తి చేస్తాం

**తల్లాడ, నవభూమి, జూన్ 30:** తల్లాడ మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ సత్వరమే పూర్తి చేస్తున్నామని తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్ సూచించారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తల్లాడ మీసేవ కేంద్రాల ద్వారా 1398 అప్లికేషన్స్ వచ్చాయని, వాటిలో 906 రేషన్ కార్డులను పూర్తి చేసినట్లు వెల్లడించారు.

## భవన నిర్మాణ అసంఘటిత కార్మికులు సమస్యలపై పోరాటం

- 500 మందితో ఇందిరా పార్క్ వద్ద ధర్నా
- జేఏస్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల హక్కుల కోసం జూలై 24న హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు కార్మికుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని, 500 మందికి తగ్గకుండా ధర్నాకు హాజరు అవుతారని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం అన్నారు. జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ ఆదేశాల మేరకు భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల హక్కుల సాధనలో భాగంగా తాము కార్మికుల అడ్డాలను ప్రతి రోజూ సందర్శిస్తున్నామని, కార్మికుల ఆడ్డాల వద్ద మాట్లాడుతుంటే భవన నిర్మాణ అసంఘటిత కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తామూ పాల్గొంటామని, ఇతర ప్రాంతాల కార్మికులకు ధర్నా గురించి చెపుతామని అంటున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో సోమవారం భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహా ధర్నాకు సంబంధించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో అన్ని జిల్లాల్లో తమ కార్యాచరణ చేపడతామని తెలిపారు. హైదరాబాద్లోని కార్మికుల అడ్డాల్లో భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహా ధర్నా ప్రచార కార్యక్రమం చేపట్టిన జేఎస్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ , కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, జేఎస్టీయూసీ నాయకులు తప్పెట్ల జయరాజ్, ప్రచార కార్యదర్శి గూడెం రాజ్ కుమార్ తదితరులను ఆయన ప్రశంసించారు.

కార్మిక పోరాటాలు తీవ్రం చేయాలని, భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులు శ్రమ దోపిడికీ గురవుతున్నారని, వారికి చట్టాలు ఉపయోగపడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి లేబర్ కార్డులు కొనసాగించాలని, 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు 5 వేల రూపాయల ఫింఛన్ ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలలో కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సహజ మరణాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లతో హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులకు తెలిసేలా కార్యక్రమాలు చేయాలని నాయకులకు రత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జేఎస్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్, రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, 4వ డివిజన్ ప్రధాన కార్యదర్శి తప్పెట్ల జయరాజ్, ప్రచార కార్యదర్శి గూడెం రాజ్ కుమార్, బొడికల వెంకట్ తదితరులు ధర్నా విజయవంతం చేయడానికి పలు సూచనలు చేశారు

## మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యంపై మోడీ మౌనం ఏమిటీ..?

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- తెలంగాణలో బీజేపీ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుంది
- హెూంమంత్రి అమిత్ షా దుర్మార్గమైన వ్యాఖ్యలు చేస్తున్నాడు
- సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని కిషన్ రెడ్డి రక్షిస్తున్నాడు
- ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు బహుమతుల్లా కట్టబెడుతున్నారు
- రాహుల్ గాంధీ పట్ల ప్రజలకు నమ్మకం ఉంది, భవిష్యత్ నాయకుడు ఆయనే



**కూకట్‌పల్లి, జూన్ 30, (నవభూమి ప్రతినిధి):** మన దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకుంటున్నా, ఆయనను నిలదీయకుండా ప్రధాని మోడీ మౌనం పాటిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ట్రంప్ వంటి విదేశీ నాయకులు భారత రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేస్తే, నీకు దీనిలో సంబంధమేంటి ? అని ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రధాని మోడీకి లేదా అన్నారు. కానీ ఇంత వరకు ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. భారత అంతర్గత వ్యవహారాలపై మౌనంగా ఉండటం అప్రజాస్వామిక ధోరణికి సంకేతం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో పర్యటించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దుర్మార్గమైన వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరాధారంగా విమర్శించారని డా. సత్యం ధ్వజమెత్తారు. ఢిల్లీ కాంగ్రెస్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మారిందని అమిత్ షా అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే అమిత్ షా, కేసీఆర్ పాలన సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందన్నారు. కానీ అప్పట్లో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పలుమార్లు కలిసి అవినీతిపై సీబీఐ విచారణ కోరారన్నారు. ఆధారాలు ఇవ్వడానికి సిద్ధమున్నామని కూడా చెప్పారు. అయినా నేడు వారు స్పందించలేదు గదా...కనీసం కేసు కూడా పెట్టలేదని ఆయన మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలంటూ కిషన్ రెడ్డి అంటున్నారని, కానీ తెలంగాణను దోచుకున్న కాళేశ్వరం అవినీతి మీద మాత్రం మౌనంగా ఉన్నారని మండపడ్డారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని రక్షించేందుకు కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని కేంద్రం తీరుపై తీవ్రంగా ఆయన విరుచుకుపడ్డారు. ఈటెల రాజేందర్ సిగ్గు లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టుకు క్యాబినెట్ అప్రూవల్ ఉందంటున్నారని విమర్శించారు. మరోవైపు కేటీఆర్, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సీబీఐ విచారణ కోరుతున్నారని, మరి పది ఏళ్లుగా రాష్ట్రాన్ని దోచింది ఎవరు అంటూ ప్రశ్నించారు. ట్యాపింగ్ వ్యవహారంలో గులాబీ దొంగల కుట్ర బయట పడిందన్నారు. ఈ గులాబీ ముఠా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డెవలపర్లు అందరినీ ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేసి కోట్లు వసూలు చేసిందన్నారు. ఇది ఫోన్ ట్యాపింగ్ కాదని, ఇది డీల్ మాఫియా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

13 ఏళ్లుగా బీజేపీ పాలన దేశాన్ని అప్రకటిత ఎమర్జెన్సీ వైపు నడిపిస్తోందని డా. సత్యం అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకానికి పెట్టడమే కాకుండా రాష్ట్రపతి వంటి గౌరవ పదవిని కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు బహుమతుల్లా కట్టబెడుతున్నారన్నారు. బ్లాక్ మనీపై మాటలు చెప్పే బీజేపీ, కార్పొరేట్ శక్తులకు వేల కోట్లు వెనకేసేలా మారిందన్నారు. దీంతో పేదలు మరింత పేదలవుతున్నారని, ఇది వికసిత్ భారత్ కాదు.. విక్రయ భారత్ అని మండిపడ్డారు.

రాహుల్ గాంధీ పట్ల ప్రజలకు నమ్మకం ఉంది, భవిష్యత్ నాయకుడు ఆయనే అని

రాహుల్ గాంధీ పట్ల ప్రజల నమ్మకాన్ని వివరిస్తూ...రాహుల్ గాంధీ 140 కోట్ల భారతీయుల గొంతుక అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేతగా దేశం పట్ల తపనతో, ప్రజల పట్ల ప్రేమతో, యువతకు స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆయన ప్రజాస్వామ్య విలువలకు పరిరక్షకుడిగా, రాజ్యాంగానికి రక్షణ గోడగా నిలుస్తున్నారని స్పష్టంచేశారు. రాబోయే రోజుల్లో ఆయన బీజేపీకి గుణపాఠం చెప్తారని ధీమా వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన పైప్ లైన్ రోడ్ శ్రీ లక్ష్మిగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు



**కుత్బుల్లాపూర్ - జూన్ 30: (నవభూమి ప్రతినిధి)** యయోజకవర్గం పరిధిలోని132 జీడిమెట్ల డివిజన్,పైప్ లైన్ రోడ్, శ్రీ లక్ష్మిగంగా ఎంక్లేవ్ లో గత 20 సంవత్సరాల నుండి 350 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.. గతంలో నుండి 40 ఫిట్ల రోడ్డు ఉంది కాని ఇప్పుడు రోడ్డు వైండింగ్ లో భాగంగా 60 ఫిట్ల రోడ్డు ఏర్పాటు చేసేందుకు అధికారులు మార్కింగ్ చేసారని ఎలాగైనా తమ కుటుంబాలకు ఆదుకోవాలని లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని శ్రీ లక్ష్మిగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు కలిసి విన్నవించుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ శ్రీ లక్ష్మీగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు అందజేసిన వినతిపత్రం పట్ల వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారందరి కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బాలప్ప, బండి శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రెటరీ రమణ రెడ్డి, ఉపాధ్యక్షులు పెంటరెడ్డి, సెక్రెటరీ కృష్ణయ్య, సభ్యులు కౌశిక్, సురేందర్ ప్రసాద్, నాయుడు గార్లతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు..

# షాపూర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు- ప్రింటర్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు పింటర్ పంపిణీ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు..అనంతరం ప్రభుత్వ బడుల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరిస్తున్న గణేష్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..షాపూర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న ఎంఈఓ ఆఫీస్ కోసం మంజూరైన 54 లక్షలతో భవనం పునర్నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..నాలుగు గోడల మధ్య ఉన్న విద్యార్థుల ఆలోచనలే రేపటి బం భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం ప్రభుత్వ బడులలో అనేక సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. కావున ప్రభుత్వ బడిలో అడ్మిషన్లు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేందర్ గౌడ్, బుచ్చి రెడ్డి, మండల విద్యాధికారి జెమిని పాఠశాలప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, శ్రీహరి, యాదగిరి, శివ, కృష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాధవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు





# బెస్ట్ అవలేబుల్ పథకం పెండింగ్
## ఫీజు బకాయిలైన రూ. 200 కోట్లను చెల్లించాలి

■ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రికి డిబిఎఫ్, వివిధ సంఘాల వినతి










**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, జూన్ 30 :** రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 200 కోట్లు ఫీజు బకాయిలను చెల్లించాలని డిబిఎఫ్, అంబేద్కర్ సంఘం,మాలమహానాడు తదితర సంఘాల నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కి విన్నవించాయి. సొమవారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పిశంకర్ అధ్వర్యంలో సచివాలయంలోని మంత్రి కార్యాలయం లో వినతి పత్రాన్ని సమర్పించారు. అధేవిధంగా రాష్ట్ర దళిత అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ కార్యాలయాలలో కూడా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మూడు సంబత్సరాల నుండి చెల్లించకపొవడంతో ఎస్సీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు. రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ విన్నవించినది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రవెట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ ఉచిత విద్యా పథకం కింద ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డే స్కాలర్,రెసిడెన్షియల్ లో 26 వేల కు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు దాటుతున్న నేటికి పిల్లలను చాలా పాఠశాలలో చేర్చుకొకపొవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. పిజు లు చెల్లించాలని తల్లిదండ్రులను,విద్యార్థులను మానసికంగా వెధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్య,నొట్ పుస్తకాలను నేటికి అందజేయలేదు.కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫిజు బకాయిలను చెల్లించి ప్రవెట్ పాఠశాల యాజమానుల వేధింపుల నుండి తల్లిదండ్రులను,పిల్లల కాపాడాలని ,చదువులు సాఫిగా కొనసాగేలా చూడాలని కోరుతున్నామన్నారు.ఎస్సి,ఎస్టి కమీషన్ స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తిసుకెల్లి సమస్యను పరిష్కరిస్తనని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మాహనాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,వివిధ సంఘాల నాయకులు కుల్పగురి రాజేష్,మక్తల్ పృద్వీరాజ్ ,శ్రీను,సుధాకర్ ,లింగన్న,బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించని నిజాంపేట్ కమిషనర్‌ను వెంటనే మార్చాలి

■ ఆకుల సతీష్




**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి,)** నిజాంపేట్ కార్పొరేషన్ నందు నిర్వహించే ప్రజావాణి ఏర్పాట్లపై గతవారం ఆగ్రహం వ్యక్తం చేయగా ఈ వారం నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజావాణి బోర్డు ఏర్పాటే కాకుండా వివిధ డిపార్ట్మెంట్ల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు కానీ విశేషమేమంటే అంటే కమిషనర్ మాత్రం ప్రజావాణికి ఎందుకు హాజరవ్వడం లేదు అని అధికారుల నిలదీయడమే కాకుండా గతంలో చెరువులు, పార్కులు, రోడ్ల ఆక్రమణలు అక్రమా అనుమతులు నిర్మాణాలపై గత ఆరు నెలలుగా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసిన నామమాత్రంగా నోటీసులు ఇచ్చి మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరించడం పై కలెక్టర్ కి నిజాంపేట కార్పొరేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై మరొక్కసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడమే కాకుండా చర్యలు తీసుకోకుంటే వచ్చే సోమ కేజీఎంవారం నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించడం జరిగింది. కాలనీ పార్కులు కాపాడండి.. కాలనీ వాసులు సర్వే నెంబర్ 70 76, 97 ,98,99,101,102,103,104,105,106 కేజీ ఎం కాలనీ బాచుపల్లి లేఔట్ నందు 12.22 ఎకరాల స్థలంలో వెంచర్ (1988)చేయడం జరిగింది. మొదట వెంచర్లు ఐదు పార్కులు ఉండడం తర్వాత మేనేజ్ చేసి రెండు వెంచర్లు రెండు పార్కులే ఉన్న ప్రస్తుతం ఆ రెండు పార్కులను కూడా కాపాడకపోవడం అ పార్కుల్లో 2024 2025 సంవత్సరంలో పార్క్ స్థలంలో బై నెంబర్ వేసుకొని రిజిస్ట్రేషన్ అవుతున్న మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. తక్షణమే పార్కు స్థలాలు సర్వే చేసి, ఫెన్సింగ్ వేసి రక్షించి , ప్రజా వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ ,అమలేశ్వరి ,ఈశ్వర్ రెడ్డి ముఖేష్, చందు, త్రిలోక్,త్రిలోక్ చందర్, చంద్రశేఖర్, రాజేంద్ర, ఆనంద్ రెడ్డి, రమేష్, సాయినాథ తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రజావాణి’ దరఖాస్తులను పరిష్కరించాలి

**భువనగిరి జూన్ 30:(నవభూమి ప్రతినిధి,)** ‘ప్రజావాణి’కి వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కర్‌రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ‘ప్రజావాణి’లో 86 దరఖాస్తులు తీసుకొని మాట్లాడారు. అర్జీలకు ప్రాధాన్యం ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తుల్లో అత్యధికంగా రెవెన్యూశాఖకు చెందినవి 54 వరకు ఉన్నాయి. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, డీఆర్డీవో నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. చెరువు శిఖంలో ఉన్న వ్యవసాయ బోరు నీటిని సొంతానికి వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని యాదగిరిగుట్ట మండలం బాహుపేటకు చెందిన రైతులు ఆరే సిద్దయ్య, జహంగీర్,సాయిలు, మల్లేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఖాళీ స్థలానికి ఇంటి నంబర్ కేటాయించి నిర్మాణాలకు అక్రమ అనుమతులు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శిపై, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన కందుల శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

# సంస్థ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేయాలి





**ఉప్పల్ -నవభూమి:** ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యం గా నిరంతరం కృషి చేయాలని ఆర్టీసీ సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్) జీ ఎన్ పవిత్ర తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో జరిగిన ప్రగతి చక్ర అవార్డు కార్యక్రమంలో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఎక్కువ ఆదాయము తీసుకువచ్చిన కండక్టర్లు, ఎక్కువ ఇందనం పొదుపు చేసిన డ్రైవర్లు, యాంత్రిక సమస్యలు లేకుండా కృషిచేసిన మెకానిక్ లు, ప్రయాణికులు పోగొట్టుకున్న బం ఆభరణాలు, నగదు, వస్తువులను అప్పగించిన సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో పాటు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ప్రయాణికులకు విశిష్ట సేవలు అందించడంతో పాటు అధిక ఆదాయాన్ని సమకూర్చేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని తెలిపారు. భక్తుల కొరకు ఆర్టీసీ ప్రవేశ పెట్టిన టూర్ ప్యాకేజీ లపై విస్కృత ప్రచారం చేసి బస్సు లను బుక్ చేయాలన్నారు. నగదు ప్రయాణికులు ఇతర వాహనాలలో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించేలా ఉద్యోగులు కృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి సంస్థ పురోభివృద్ధే ధ్యేయంగా పనిచేసి సంస్థ అభివృద్ధి తో పాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆమె సూచించారు. డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ సిబ్బంది, ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహారించకుండా ప్రయాణికులకు అత్యుత్తమమైన సేవలను అందిస్తూనే లాభాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (మెకానిక్), సాయి సుబ్రహ్మణ్యం, అధికారులు వెంకటేశ్వర్లు, లక్ష్మి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు వచ్చేనా?

**కరీంనగర్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి నిర్మాణాలు కూడా చేపట్టి వేగవంతంగా పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీతోపాటు మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. దీంతో కరీంనగర్ నియోజకవర్గంలో ఒకవైపు ఆశలు చిగురిస్తుండగా.. మరోవైపు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం అమలు వ్యవహారం సజావుగా సాగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీతోపాటు కార్పొరేషన్లు, పట్టణాలపై దృష్టి సారించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. స్థానికంగా కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు ఒకింత అనుమానాలకు కూడా గురిచేస్తున్నాయి ఏర్పాటు కాని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే కరీంనగర్ కార్పొరేషన్ కూడా ఉన్నది. కరీంనగర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఇప్పటికీ ఏర్పాటు కాలేదు.

# ఫిర్యాదులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు

- అధికారులను నిలదీసిన ఆకుల సతీష్ టీమ్
- ప్రజావాణి గైర్హాజరౌతున్న కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి బోర్డు ఎక్కడ?
- టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
- పార్కులో కబ్జాలపై స్పందించని అధికారులు





**కుత్బుల్లాపూర్ - జూన్ 30:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ నందు నిర్వహించే ప్రజావాణి ఏర్పాట్లపై గతవారం ఆగ్రహం వ్యక్తం చేయగా ఈ వారం నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజావాణి బోర్డు ఏర్పాటే కాకుండా వివిధ డిపార్ట్మెంట్ల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు . విశేషమేమంటే అంటే కమిషనర్ మాత్రం ప్రజావాణికి ఎందుకు హాజరవ్వడం లేదు అని అధికారుల నిలదీయడమే కాకుండా గతంలో చెరువులు, పార్కులు, రోడ్ల ఆక్రమణలు అక్రమా అనుమతులు నిర్మాణాలపై గత ఆరు నెలలుగా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసిన నామమాత్రంగా నోటీసులు ఇచ్చి మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరించడం పై కలెక్టర్ కి నిజాంపేట కార్పొరేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై మరొక్కసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడమే కాకుండా చర్యలు తీసుకోకుంటే వచ్చే సోమవారం నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించడం జరిగింది. కేజీఎం కాలనీ పార్కులుకాపాడండి.. కాలనీ వాసులు: సర్వే నెంబర్ 70 76, 97 ,98,99,101,102,103,104,105,106 కేజీ ఎం కాలనీ బాచుపల్లి లేఔట్ నందు 12.22 ఎకరాల స్థలంలో వెంచర్ 1988చేయడం జరిగింది. గ్రామపంచాయతీ లేఔట్ లో మొదటి ప్లాన్ నందు 5 పార్కులు చూపించడం జరిగింది. అదేవిధంగా 2 లేఔట్ అంటూ రెండు పార్కులే చూపించడం జరిగింది. 2000 ఇప్పటివరకు ఒక్క పార్కులో మాత్రమే గుర్తించి ఫెన్సింగ్ వేయించడం జరిగింది (వాటర్ ట్యాంక్) ,మిగిలిన పార్కులను ఇప్పటివరకు గుర్తించడం / ఫెన్సింగ్ వేయించడం జరగలేదు. దీనిపై గతంలో కమిషనర్ అడిషనల్ కలెక్టర్ వాళ్ళు కలిసి మిగిలిన పార్కులు కబ్జా గురవుతున్నాయని ఫిర్యాదు చేయగా, 2023 ఫిబ్రవరిలో అప్పటి కమిషనర్ రామకృష్ణ పార్క్ కాపాడుదాం ,ఫెన్సింగ్ వేస్తామని లెటర్ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు కూడా మిగిలిన పార్కులను గుర్తించడం కానీ, ఫెన్సింగ్ వేసి రక్షించడం చేయలేదు. మొదటి లేఔట్ నందు ఐదు పార్క్ వచ్చి రెండవ లేఔట్ నందు రెండు పార్కులు ఉన్నా కూడా ఇప్పటివరకు వాటిని అభివృద్ధి లేదు.అంతేకాకుండా ఇటీవల కాలంలో 2024,2025 రెండు పార్కులను అదనంగా బై నెంబర్లతో ప్లాట్లు రిజిస్ట్రేషన్ పార్కు స్థలాల్లో జరుగుతున్న కూడా ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావున తక్షణమే పార్కు స్థలాలను గుర్తించి, పార్క్ స్థలాలకు ఫెన్సింగ్ వేయించు పరిరక్షించాలని పార్క్ స్థలాల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్ జరిగిన వాటిని తక్షణమే రద్దు చేయించే విధంగా చర్యలుతీసుకోవాలనికాలనీవాసులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ ,అమలేశ్వరి ,ఈశ్వర్ రెడ్డి ముఖేష్, చందు, త్రిలోక్,త్రిలోక్ చందర్, చంద్రశేఖర్, రాజేంద్ర, ఆనంద్ రెడ్డి, రమేష్, సాయినాథ తదితరులు పాల్గొన్నారు

# NAAT 2024-25లో విద్యార్థుల ప్రతిభకు ఘన సన్మానం










**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ కు చెందిన విద్యార్థులు (నేషనల్ అనలిటికల్ అప్టిట్యూడ్ టెస్ట్) 2024-25 లో అసాధారణ ప్రతిభను కనబరిచి, రాష్ట్రం దేశ స్థాయిలో విశేష ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణం.

3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు రెండు దశలలో నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో పోటీపడి, తమ విశ్లేషణాత్మక నైపుణ్యాన్ని చాటారు. విద్యార్థుల విజయాన్ని గుర్తించి, పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో విజేతలకు ఎక్సలెన్స్ సర్టిఫికెట్లు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయబడినాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన మా యువ, దృఢమైన నాయకత్వ గల డైరెక్టర్ శ్రీ అభిషేక్ రెడ్డి విద్యార్థులకు ఉత్తేజకరమైన ఉపన్యాసం ఇచ్చారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఆశయం, కృషి పట్ల నమ్మకం, విజయ దిశగా సాగాలనే స్ఫూర్తిని నూరిపోసింది.

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, ప్రతి సంవత్సరం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా అవకాశాలను అందిస్తూ, పిల్లలకు పోటీ ప్రపంచంలో ముందడుగు వేయడానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

ఈ గొప్ప విజయాన్ని సాధించిన మా ప్రతిభావంతులైన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు! మీ శ్రద్ధ, క్రమశిక్షణ పట్టుదల మా పాఠశాల గౌరవాన్ని పెంచాయి.

మేధావులు జన్మిస్తారు కాదు సవాళ్లతో, ఆసక్తితో, ధైర్యంతో నిర్మించబడతారు. %చీూాూ% ఈ ప్రయాణానికి కేవలం ఆరంభం మాత్రమే.” ఈ విజయంలో పాలుపంచుకున్న ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు కూడా మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మనమంతా కలసి విద్యార్థుల భవిష్యత్తును బలంగా నిర్మిద్దాం

## ప్రభుత్వ వైద్య కళాశాల, బోధనాస్పత్రి అభివృద్ధికి చర్యలు

### కలెక్టర్ హనుమంతరావు, డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్

**భువనగిరి జూన్ 30 (నవభూమి ప్రతినిధి)** జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలను, బోధనాస్పత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్య లు తీసుకుంటోందని కలెక్టర్ ఎం.హనుమంతరావు, డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్ అన్నారు. వైద్య కళాశాల, బోధనాస్పత్రిలో మౌలిక వసతుల కల్పన, వైద్య సేవలను పరిశీలించేందుకు ప్రభుత్వం నియమించిన మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. ఎంసీఎంసీ సభ్యులైన కలెక్టర్ హనుమంతరావు, డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్, మహేశ్వరి జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ నాగేందర్ కళాశాల ను, ఆస్పత్రిని తనిఖీచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, కళాశాల శాశ్వత భవనం కోసం వైటీడీఏ పరిధిలో ప్రభుత్వం కేటాయించిన 20ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. రెండు మూడేళ్లలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు, హాస్టల్స్, పూర్తిస్థాయి వసతులతో కూడిన ఇత ర భవనాలను నిర్మిస్తామన్నారు.

## తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమి కబ్జా

### ■ సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకరి సిద్దేశ్వర, దండు ఇస్తారి ఆరోపణ

**రాజేంద్రనగర్, జూన్ 30 (నవభూమి ప్రతినిధి)** సుల్తాన్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమి కబ్జా చేశారని సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకర్ సిద్దేశ్వర తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 129 (16-24) 142 (8-26) లో ఉన్న భూమి అంత ప్రభుత్వ భూమి అని సీసీఎల్ఏ స్థానిక ఎమ్మార్వో పాటు ఆర్డిఓ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు యాటకారి సిద్ధేశ్వర్, దండు ఇస్తారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుల్తాన్ పల్లి లో సర్వే నెంబర్ 129 (16-24) %ు% 142 (8-26) భూమిని కొంతమంది వ్యక్తులు. ఆక్రమించుకొని నకిలీ పత్రాలతో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి రికార్డులలో ధరణిలో తమ పేర్లను ఎక్కించుకోవడం జరిగిందని ఈ భూవివాదంపై న్యాయస్థానంతోపాటు అప్పటి ప్రభుత్వంతో ఫిర్యాదు చేయడంతో చేయడంతో ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి. అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించిందని తెలిపారు. 2007 సంవత్సరంలో ఖమ్మంలో ఉన్న 80 మందికి ఇందిరమ్మ పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయన సదరు వ్యక్తులను నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు యత్నించినట్లు తెలిపారు. అనేకమైన అష్ట నష్టాలను భరించి కేసులను ఎదుర్కొని ప్రజలకు న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. సదరు వ్యక్తులకు ఈ నిర్ణయం చెంపపెట్టు లాంటిదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న నిరుపేదలకు ప్లాట్ల రూపంలో భూమిని కేటాయించాలని కోరారు. శంషాబాద్ ఎమ్మార్వో స్పందించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## విద్యపై తత్వం, విధానం, ప్రాక్టీస్ అంశాలపై
## న్యూఢిల్లీలో విజయవంతంగా ముగిసిన 3 రోజుల విద్యాసదస్సు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** విద్యపై తత్వం, విధానం, ప్రాక్టీస్ అంశాలపై మూడు రోజుల విద్యాసదస్సు న్యూఢిల్లీలో విజయవంతంగా ముగిసింది భవిష్యత్ విద్యారూపును మలచే లక్ష్యంతో జాతీయస్థాయిలో జరగిన మేధో చర్చలకు నూతన దిశ న్యూఢిల్లీ ప్రముఖ థింక్‌టాంక్ సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ (CCS), న్యూఢిల్లీ ఇండియన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (ISPP) సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 27 నుండి 29 వరకు "విద్య: తత్వం, విధానం, ప్రాక్టీస్" అనే అంశంపై మూడు రోజుల విద్యాసదస్సు (Colloquium) భారత రాజధాని న్యూఢిల్లీలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమాలోచన సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యా నిపుణులు, విధాన రూపకర్తలు, పాఠశాలల అధిపతులు, విద్యావేత్తలు, సంఘ సంస్కర్తలు పాల్గొని తాత్విక, విధానపర, ప్రాథమిక బోధన సంబంధిత అంశాలపై లోతైన చర్చలు జరిపారు.

సదస్సు ముఖ్యాంశాలు

ఈ కోలోక్వియం సోక్రటిక్ సెమినార్ పద్ధతిలో సాగింది, ఇది భాగస్వామ్య చర్చ, విమర్శనాత్మక ఆలోచన గౌరవపూర్వక సంభాషణలకు వేదికగా నిలిచింది. ప్రముఖ తాత్వికుల రచనలను ఆధారంగా చేసుకుని విద్యా వ్యవస్థపై ప్రస్తుతానికి అవసరమైన మార్గాలను పరిశీలించారు.

ముఖ్య అతిథులు పాల్గొన్నవారు:

సాదుల మధుసూదన్, రాష్ట్ర అధ్యక్షులు, TRSMA - తెలంగాణ

డా. కామటిరెడ్డి గోపాల్ రెడ్డి, జాతీయ సలహాదారు - NISA & TRSMA

మహారాష్ట్ర, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుండి ప్రతినిధులు

డా. అమిత్ చంద్ర,

శ్రీ ఆనంద్ కుమార్, సీనియర్ ఫెలో,

పలువురు విద్యా పరిశోధకులు, ఆచార్యులు, సంస్థల ప్రతినిధులు

ముగింపు సభలో ప్రముఖ రచయిత బహుళ పఠిత పబ్లిక్ ఇంటెలెక్చువల్ శ్రీ గురుచరణ్ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, విలువలపై ఆధారిత విద్యావ్యవస్థ, విద్యార్థి కేంద్రిత పాఠ్యదృష్టి అవసరాన్ని ప్రభావవంతంగా వివరించారు.

చర్చించిన ప్రధాన అంశాలు:

1. పిల్లల హక్కులు రాజకీయ తత్వం

లాక్, రూసో, కాంట్, స్పెన్సర్ తత్వాల ఆధారంగా పిల్లల స్వాతంత్ర్యం, తల్లిదండ్రుల హక్కులు ప్రభుత్వ నియంత్రణల మధ్య అంతఃసంగతి పై చర్చ.

2. బోధనా విధానాలు వికేంద్రీకరణ

జాన్ టేలర్ గాటో, హయెక్ రచనల ఆధారంగా వాస్తవిక విద్యా మోడళ్ల అవసరంపై చర్చ.

3. The Beautiful Tree - జేమ్స్ టూలీ

తక్కువ ఖర్చుతో నడిచే ప్రైవేట్ పాఠశాలలు, వాటి సమర్థత, విద్యా ఎంపిక స్వేచ్ఛ నియంత్రణ రహితతపై చర్చ.

4. రాష్ట్ర పాత్ర మార్కెట్ శక్తులు మిల్టన్ ఫ్రీడ్మన్ సిద్ధాంతాల ఆధారంగా స్కూల్ వోచర్లు, స్పర్ధాత్మక వ్యవస్థల ద్వారా విద్యా నాణ్యత పెంపుపై చర్చ.

5. నియంత్రణల ప్రభావం విధాన పరమైన నియంత్రణలు బోధనలో కుదింపులు ఎలా తేవడమో, పాఠశాలలకు స్వేచ్ఛ లోపించడం, తల్లిదండ్రుల విశ్వాసం తగ్గించడం వంటి ప్రభావాలపై విశ్లేషణ.

6. స్కూలింగ్ %జం% లెర్నింగ్

లాంట్ ప్రిట్‌చెట్ సిద్ధాంతాల ఆధారంగా, విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదల








కాకుండా, కేవలం నమోదు లెక్కలకే ప్రాధాన్యత ఇవ్వడాన్ని విమర్శిస్తూ చర్చ.

ముఖ్యమైన అవగాహనలు సమీక్షలు:

ఈ కోలోక్వియం ద్వారా ప్రముఖ బోధనా-విధాన విభేదాలపై నూతన దృష్టికోణాలు ఏర్పడ్డాయి:

స్వేచ్ఛ , నియంత్రణ రాష్ట్రం, వ్యక్తి ఏకరూపత , వైవిధ్యం

స్కూలింగ్ , అసలైన లెర్నింగ్

**సారాంశంగా:**

విద్యార్థుల స్వేచ్ఛకు పెద్దపీట వేయాలి

తల్లిదండ్రులకు విద్యా ఎంపిక హక్కు కల్పించాలి







నియంత్రణలను తగ్గించాలి విలువల ఆధారంగా విద్యావ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలి మార్కెట్ ఆధారిత సంస్కరణలు అమలుపరచాలి

**భవిష్యత్తు దిశగా**

ఈ కోలోక్వియం కేవలం చర్చల వేదిక మాత్రమే కాకుండా, వాస్తవిక విద్యా సంస్కరణలకు మార్గదర్శకంగా నిలిచింది. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా నాయకులను ఒక వేదికపైకి తెచ్చి, భావప్రాప్తిని ప్రేరేపించింది. విద్యా విధాన రూపకల్పనలో స్వేచ్ఛ, బాధ్యత విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని నినదించింది.

